# శ్రీశ్రీ కళావేదిక

అనంతపురము - 515 003, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC CARE - Journal
Arts & Humanities
Sl.No. : 35

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 19 - Issue. 5 - Spl. Edition - May 2022 - ISSN No. : 2456-4702

# మహాకవి శ్రీశ్రీ జీవితం - సాహిత్యం



## జాతీయ సదస్సు

తేది:9 & 10 మే 2022

నిర్వహణ :

**శ్రీశ్రీ కళావేదిక**

**శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం శాఖ**

**అనంతపురం -515 003.**

| | | |
|---|---|---|
| 26. శ్రీశ్రీ కవితా హృదయం : ఒక పరిశీలన | - ఓ. అన్నమ్మ | 121 |
| 27. ఖడ్గసృష్టిలో అభ్యుదయ భావనలు | - సుభాషిణి ప్రత్తిపాటి | 124 |
| 28. శ్రీశ్రీ సాహిత్యం - ఖడ్గసృష్టి స్థానం | - మార్తల పవన్ కుమార్ రెడ్డి | 127 |
| 29. మహాప్రస్థానం - శ్రీశ్రీ భావాలు | - తాడి రేవతి | 130 |
| 30. శ్రీశ్రీ 'మహా ప్రస్థానం' కవితలు | - డా॥. కడివెండి మమత | 134 |
| 31. మహాకవి "శ్రీశ్రీ" - మహాప్రస్థానం : కావ్య స్వరూపం - వస్తు పరిచయం | - రామకృష్ణ ఇడుకుల్ల | 138 |
| 32. శ్రీశ్రీ కవిత్వంలో 'అధివాస్తవికత' | - భమిడిపాటి గౌరీశంకర్ | 151 |
| 33. శ్రీశ్రీ మహాప్రస్థానం - అనుశీలన | - హిమబిందు వేదుల | 154 |
| 34. శ్రీ శ్రీ జయభేరి - ఒక విశ్లేషణ | - డా॥. టి. శ్రీదేవి | 158 |
| 35. సాహిత్యంపై మహాకవి శ్రీశ్రీ ప్రభావం | - పి. గాయిత్రి | 161 |
| 36. మహాప్రస్థానం - పీడిత తాడిత వర్గాల రాజ్యాంగం | - కొండ మోహన్ | 166 |
| 37. శ్రీ శ్రీ మహా ప్రస్థానం - సామాజిక చిత్రణ | - బి. క్యాథరీన | 169 |
| 38. శ్రీశ్రీ కథలు - స్త్రీ జీవన చిత్రణ | - డా॥. పులపర్తి శ్రీనివాసరావు | 174 |
| 39. తెలుగు సాహిత్యంపై శ్రీ శ్రీ ప్రభావం | - కాళేశ్వరం కృష్ణమూర్తి | 178 |
| 40. శ్రీశ్రీ మహాప్రస్థానం- అభ్యుదయవాదం | - డా॥. కె. చెన్నకేశవరెడ్డి | 183 |
| 41. "శ్రీశ్రీ దేశచరిత్రలు - మార్క్సిస్టు దృక్పథం" | - డా॥. జె. సంగీత | 186 |
| 42. శ్రీ శ్రీ కవిత్వంలో - ఆలంకారిత | - డా॥. పెద్దింటి ముకుందరావు | 189 |
| 43. శ్రీశ్రీ మహా ప్రస్థానం - కవితా వస్తువు | - పి. భార్గవీ ప్రియదర్శిని | 192 |
| 44. శ్రీశ్రీ మహాప్రస్థానం - కావ్య ప్రయోజనం | - డా॥. నేమాని శారద | 197 |
| 45. శ్రీశ్రీ జీవితం - సాహిత్యం | - డా॥. జి. పార్వతి | 201 |
| 46. శ్రీరంగం శ్రీనివాసరరావు జీవితం - సాహిత్యం | - డా॥. మాదా శంకరబాబు | 204 |
| 47. శ్రీశ్రీ సాహిత్య నేపథ్యం | - పొత్తూరి శ్రీనివాసులు | 210 |
| 48. శ్రీ శ్రీ నవరసాల కథలు - ఒక పరిశీలన | - అంకే మదనమోహన | 214 |
| 49. శ్రీశ్రీ - ఆధునిక సాహిత్యంలో వేగుచుక్క | - కె. రంగనాయకులు | 221 |
| 50. సిప్రాలి కవితలు | -డా॥. పి. నరసింహులు | 224 |
| 51. అనంతం - శ్రీశ్రీ విదేశీయాత్రానుభవాల పరిశీలన | - డా॥. ఎం. లక్ష్మయ్య | 226 |
| 52. శ్రీశ్రీ కవిత సమాజపు భవిత - విశ్లేషణ | - డా॥. జాడ సీతాపతి రావు | 231 |

BHAVAVEENA *Spl. Issue*
Vol. 19, Issue. 5, May 2022 (Spl. Issue)
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# అనంతం - శ్రీశ్రీ విదేశీయాత్రానుభవాల పరిశీలన

- డా॥. ఎం. లక్ష్మయ్య, తెలుగు ఉపన్యాసకులు, సి.ఎస్.ఎస్.ఆర్ & ఎస్.ఆర్.ఆర్.ఎం. డిగ్రీ & పి.జి కళాశాల, కమలాపురం, కడప జిల్లా.

శ్రీశ్రీ ఏప్రిల్ 30 1910 సంవత్సరంలో వెంకట రమణయ్య, అప్పలకొండ దంపతులకు విశాఖపట్నంలో జన్మించాడు. శ్రీశ్రీని తల్లిదండ్రులు శ్రీరంగం సూర్యనారాయణకు దత్తత ఇస్తారు. అందువల్ల శ్రీశ్రీ ఇంటిపేరు "శ్రీరంగం" గా మారింది. అతడు విశాఖ పట్నంలో విద్యాభ్యాన్ని కొనసాగించాడు. 1925 వ సంవత్స రంలో ఎస్.ఎస్.ఎల్సి పాసయ్యాడు. అదే సంవత్సరంలో వెంకటరమణమ్మను వివాహం చేసుకుంటాడు. 1931లో మద్రాసు విశ్వవిద్యాలయంలో డిగ్రి (బి.ఎ) పట్టానందు కుంటాడు. 1938లో ఆంధ్ర ప్రభలో సబ్ ఎడిటర్గా పనిచేశారు. తర్వాత ఆకాశవాణి ఢిల్లీలోను, మిలటరీలో, ఆంధ్రవాణి పత్రికలోను వివిధ స్థాయిల్లో పని చేశాడు.

శ్రీశ్రీ 1933 నుండి 40 మధ్యకాలంలో మహా ప్రస్థానం, జగన్నాథుని రథచక్రాలు, గర్జించు రష్యా వంటి గొప్ప కవితలను సంకలనం చేసి 'మహాప్రస్థానం' అనే పుస్తకంగా ప్రచురించాడు. మద్రాసులో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నాడు. ఎన్నో సినిమాలకు పాటలు, మాటలు రాశాడు. పిల్లలు లేకపపోవడం వల్ల 1949 లో ఒక బాలికను దత్తత తీసుకుంటాడు. 1956లో సరోజను రెండవ వివాహం చేసుకుంటాడు. ఆమెకు ముగ్గురు కూతుళ్ళు, ఒక కుమారుడు జన్మించారు. శ్రీశ్రీ ఉద్యో గాలు చేయలేకపోవడం, మొదటి వివిహంలో పిల్లలు కల్గకపోవడం, 50 సంవత్సరాల వయసులో రెండవ పెళ్ళి, పిల్లలు కల్గడం. సినిమాల్లో సంపాదించి, తాను ఒక సినిమాను సొంతంగా తీయడం వల్ల సంపాదించినదంతా పోగొట్టుకోవడం. శ్రీశ్రీ అస్థిరత వల్ల సాహితీ సంఘాల్లో వివిదాలు రావడం. ఇలా ఎన్నెన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవలసివచ్చింది.

శ్రీశ్రీ రాసిన ఆత్మకథ 'అనంతం' సాదారణ పరిస్థితుల్లో ఎవరూ ఊహించని, పాఠకులకు మింగుడుపడని విడ్డూరమైన ప్రసంగాలతో నింపాడని చెప్పవచ్చు. శ్రీశ్రీ వ్యక్తిత్వం పై ఎన్నో వ్యతిరేక ప్రభావాలు వేసినా అతని ఆకర్షకు ఇసుమంతైనా తగ్గించలేదని చెప్పవచ్చు.

శ్రీశ్రీ గురించి బూదరాజు రాధాకృష్ణ " శ్రీశ్రీతో ఏకొంత కాలమైనా పరిచయం గల వారెవరైనా అతడు వయసొచ్చిన పసివాడని, అమాయకుడైనా చురుకైన వాడని, అహంకారియైనా తలవంచుకుంటాడని, విచారణ శాలియైనా తప్పించుకు తిరుగుతాడని, ఆకర్షకుడైనా ఏడిపించగలడని అంగీకరిస్తాడు. కొన్ని అభిప్రాయాల విషయంలో అతడు జగమొండి అని చెప్పవచ్చు. సరదా పడ్డప్పుడు అతన్ని అదుపుచేయడం కష్టం. విపరీతా లోచనలో ఉన్న అతడు క్రమశిక్షణకు లొంగడు. దాపరికం లేకపోవడం, ఆలోచనలోనూ, స్వభావంలోనూ చాటు మరుగు లేకపోవడం విస్పష్టం. మాటల్లో మాత్రమే అతడు భయంకరుడు. మరో విధంగా పోరాడలేడు. వాస్తవ జీవితంలో అతడు సమస్త సాంప్రదాయిక పద్ధతులకు కట్టుబడ్డాడు. కాని తన విప్లవ భావాలతో వాటినెప్పుడూ వ్యతిరేకిస్తుండేవాడని" వ్యాఖ్యానించాడు.

"కృష్ణ శాస్త్రి బాధ ప్రపంచానికి బాధ, ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ " అని చలం యోగ్యతా పత్రంలో తెలియజేశాడు.

"కొవ్వొత్తిని రెండువైపులా ముట్టించాను అది శ్రీశ్రీలా వెలిగిందని" పురిపండా అప్పలస్వామి అన్నాడు.

"తెలుగు కవిత్వ చరిత్రలో తిరుగులేని మలుపు మహాప్రస్థానం"- అని డా॥ పాపినేని శివశంకర్ అన్నాడు.

ఆ రోజుల్లో విశాఖపట్నంలోని ధనిక కుటుంబాల్లో శ్రీశ్రీ కుటుంబం ఒకటి. తండ్రి ఇంగ్లాండులో ఐ.సి.ఎస్. చదివిస్తానంటాడు. అప్పుడు శ్రీశ్రీకి ఇంగ్లాండు వెళ్ళడ అసాధ్యమనిపించలేదు. 15 రోజులు స్టీమరులో ప్రయాణం చెయ్యడం విసుగ్గానే ఉంటుంది. తప్పదు అనుకునేవాడు. కాని శ్రీశ్రీ బి.ఎ. పాసయ్యేనాటికి వారి ఆర్థికపరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. విదేశీ ప్రయాణం అసంభవం ఆ విషయం అనుకోవడం కూడా అనవసరం. స్వదేశంలోనే నిరుద్యోగిగాను, రకరకాల చిన్న చిన్న ఉద్యోగాల్లోను ఎన్నో ఊళ్ళు తిరిగినట్లు తెలుస్తుంది. అప్పుడు అతనికి విశాఖపట్టణం తప్ప మిగిలిన ఊళ్ళన్ని విదేశీయమే అనిపించేవి.

శ్రీశ్రీకి 1953 లో చైనా వెళ్ళే అవకాశం వచ్చింది. అప్పుడు శ్రీశ్రీ ఉమ్మడి మద్రాసురాష్ట్రంలో లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు. అప్పటి ముఖ్యమంత్రి రాజగోపాలాచారి. పాస్ పోర్టు కోసం అతన్ని కలుస్తాడు. రాజగోపాలాచారి శ్రీశ్రీని అప్యాయంగా పలుకరిస్తాడు. పాస్‌పోర్టును ఇవ్వమని సిఫారసు చేస్తానంటాడు. కాని తన కింది అధికారితో పాస్‌పోర్టు ఇవ్వరాదని చెప్పిన విషయాన్ని శ్రీశ్రీ తెలుసుకుంటాడు. పాస్‌పోర్ట్ లేని కారణంతో చైనా ప్రయాణం ఆగిపోతుంది. శ్రీశ్రీ మూడు విదేశీ యాత్రలకు సంబందించిన విషయాలను గురించి తెలియజేయడమే ఈ వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.

1954 సంవత్సరంలో స్టాక్‌హోంలో జరగబోయే ప్రంచశాంతి సమితి సమావేశానికి ఆహ్వానం వచ్చింది. అప్పుడు కూడా శ్రీశ్రీకి పాస్‌పోర్టు సమస్య వచ్చింది. అప్పుడే కొత్తగా ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పడింది. కర్నూల్‌లో గూడారాల పరిపాలన సాగుతోంది శ్రీశ్రీ విశాఖపట్టణం వెళ్ళి అక్కడ కలెక్టరు ద్వారా ఆంధ్రప్రభుత్వానికి అర్జి పెట్టుకుంటాడు. కలెక్టరు ఇంగ్లీష్‌వాడు. సానుభూతితో సిఫారసు చేశాడు. దాన్ని తీసుకుని కర్నూల్‌కు వెళ్ళాడు. కర్నూలులో క్రింది స్థాయి ఉద్యోగులు కావాలని శ్రీశ్రీ ఫైలును జాప్యం చేస్తున్నట్లు తెలుసుకుంటాడు. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిని కలసి విషయం చెబుతాడు. ముఖ్యమంత్రి చొరవతో పాస్‌పోర్టు త్వరగా లభిస్తుంది. 1954 వ సంవత్సరం నవంబరు 13వ తేదిన మద్రాసు నుండి బొంబాయి వెళ్ళి అక్కడ భారతీయ ప్రతినిధి వర్గంలోని ఇతర సభ్యులతో కలసి బొంబాయిలోని శాంతాక్రాజ్ విమానశ్రయం నుండి ఎయిరిండియా విమానంలో వెలతాడు. అర్థరాత్రి రెండు, రెండున్నరకు కైరో చేరుకుంటాడు. చలికాలం కావడంతో అక్కడ చలి ఎక్కువ. శ్రీశ్రీ ఇంటిదగ్గర నుండే ఉన్ని దుస్తులు తీసుకెలుతాడు. కైరో విమానశ్రయంలో టీ త్రాగుతారు. తర్వాత రోజు ఉదయం రోమ్ చేరుకుంటారు. అక్కడ ఒక గంటసేపు సరదాగా తిరుగుతారు. సాయంత్రానికి లండన్ చేరుకుంటారు. రెండు రోజులు లండన్‌లో ఉండి స్టాక్‌హోంకు వెళతారు. స్టాక్‌హోం ఉత్తర ధృవానికి దగ్గరగా ఉండడం వల్ల అక్కడ చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. భారతీయ ప్రతినిధి వర్గంలో పండిట్ సుందర్‌లాల్ వంటి ప్రముఖులున్నప్పటికి విలియమ్స్ అనే క్రిస్టియన్ ఫాదర్‌ను నాయకునిగా ఎన్నుకుంటారు.

స్టాక్‌హోంలో దేశదేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. అక్కడ శ్రీశ్రీని ఎక్కువగా ఆకర్షించినది ఫ్లాబొనిరుడా. అతనికి ఇంగ్లీష్ రాదు శ్రీశ్రీకి స్పానిష్ రాదు. సంజ్ఞలతోనే శ్రీశ్రీ ఆటోగ్రాఫ్ పుస్తకంలో అతని సంతకం తీసుకున్నట్లు తెలుస్తుంది. ప్రపంచ కవులలో అతడు సుప్రసిద్ధుడు. అప్పటికి అతనికి ఇంకా నోబెల్ పురస్కారం రాలేదు. ఆఖరి రోజున మద్యమాంసాలతో పెద్ద విందు జరిగింది. స్టాక్‌హోం సభలు ముగిశాక శ్రీశ్రీ బృందం ఇండియాకు బయలుదేరాలనుకుంటారు. కాని భారతీయ ప్రతినిధి వర్గాన్ని సోవియట్ శాంతి సంఘంవారు రష్యాకు ఆహ్వానిస్తారు. వారి ఆహ్వానం మేరకు శ్రీశ్రీ బృందం మాస్కో నగరానికి వెలుతారు. అక్కడ వారికి రాజమర్యాదలతో అందరికి అతిథి సత్కారాలు జరిగాయి. లండన్ వీదుల్లో కనిపించే చెత్త , చెదారం మాస్కో వీదుల్లో

కనిపించదు. మొదటిరోజు క్రెమ్లిన్ భవనంలోని లెనిన్ సమాధిని సందర్శించి, అక్కడ సమాధిపై పూల మాలలను వేస్తారు. తర్వాత దాని పక్కనే ఉన్న స్టాలిన్ సమాధిని కూడా దర్శిస్తారు.

ప్రతిరోజు రకరకాల సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. వాటిలో రష్యన్ సర్కస్, శ్వాన్ లేక్ అనేవి ముఖ్యంగా చెప్పుకోదగ్గవి.నృత్య నాటికలలోని పాటల రికార్డులు కొన్ని శ్రీశ్రీ బహుమతిగా పొందాడు. సర్కస్‌లో సింహాల చేత చేయించిన విన్యాసాలు అమోఘంగా ఉన్నాయి. తర్వాత లెనిన్‌గ్రాడ్‌లో మూడు రోజుల కన్నా ఎక్కువ ఉండలేకపోయారు. అక్కడి లెనిన్ మ్యూజియం, వింటర్ ప్యాలెస్ ప్రత్యేక ఆకర్షణలని చెప్పవచ్చు. లెనిన్ పేరుకు అన్ని విధాలుగా గౌరవం తెచ్చిన మహానగరం లెనిన్‌గ్రాడ్. పిప్లవానికి పూర్వం పెట్రోగ్రాడ్ అని, సెయింట్ పీగర్స్‌బర్గ్ అని పిలవబడే ఆ నగరం రష్యా అంతటికి ముఖ్య పట్టణమని చెప్పవచ్చు.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్ అనే సంస్థ ప్రత్యేకంగా శ్రీశ్రీని మాత్రమే ఆహ్వానించినట్లు తెలుస్తుంది. అక్కడ తెలుగు భాషమీద, సాహిత్యం మీద ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో శ్రీశ్రీ చెబుతున్నదంతా పదిమంది పండితులు పుస్తకాలలో రాసుకుంటున్నారు. రెండు, మూడు గంటలసేపు ఇంగ్లీష్‌లో ఎక్కడా మాట్లాడలేదు. ఇదే మొదటిది. అయితే సాహిత్య విషయం శ్రీశ్రీకి ఆత్మీయమైనది కాబట్టి ఎక్కువ సేపు మాట్లాడాడని చెప్పవచ్చు. ఆ సభలోనే శ్రీశ్రీ దృష్టిలో తెలుగు భాషకు “ కవిత్రయం తిక్కన, వేమన, గురజాడ”లని చెప్పడం జరిగింది. తెలుగు భారతదేశంకు జాతీయ భాష కాగల అర్హతలున్నాయని జె.బి.ఎస్. హాల్డేన్ చెప్పినమాటను శ్రీశ్రీ బలపరిచాడు. సంస్కృత పదాలను జీర్ణించుకున్న కారణంచేత అటు ఉత్తరాదికి, ద్రావిడభాషా కుటుంబంలో ఒకటి కావడంవల్ల ఇటు దక్షిణాదివారికి తెలుగు నేర్చుకోవడం చాలా సులభం అని హాల్డేన్ పండితుని అభిప్రాయం. ఇప్పటికీ తెలుగు మన జాతీయ భాష కావాలనేది శ్రీశ్రీ అభిమతం కూడా. దేశంలో హిందీ భాషదే మొదటి స్థానమైనప్పటికి ఆభాష మాట్లాడేవారి సంఖ్య నలభై శాతానికి మించదు. అంతేకాక హిందీ ఒక చిన్న చెట్టుకు పరిమితం. రెండవ భాష అయిన తెలుగు సుమారు ఆరుకోట్ల మందికిపైగా ఆంధ్రులకు మాతృభాష. పైగా తెలుగు వారు దేశమంతటా అన్ని రాష్ట్రాలలోను వ్యాపించి ఉన్నారు. ముత్యాల్లాంటి తెలుగక్షరాలంటూ లిపి మీద లేనిపోని సెంటిమెంట్లు పెట్టుకోవడం మాని రోమన్ లిపిలో (a,aa,i,ee ఈ విధంగా) తెలుగును నేర్పితే అప్పుడు మన దేశం ఆధునిక యుగంలోకి ప్రవేశిస్తుం దనేది శ్రీశ్రీ అభిమతం. ప్రపంచ తెలుగు మహాసభలవారు ఈ విషయాన్ని ఆలోచించడం మంచిదని అతని మనోభావాన్ని వ్యక్తపరిచాడు.

రెండవ పర్యటన పూర్తిగా శ్రీశ్రీ సొంత ఖర్చుతో సాగిందని చెప్పవచ్చు. అందుకుగాను ఒక మార్వాడి దగ్గర అతని కారు 6000రూపాయలకు తాకట్టు పెట్టాడు. ఈ సారి కూడా ప్రపంచ శాంతి సంఘ ప్రతినిధిగానే వెళ్ళాడు. స్టాక్‌హోంలో వారం రోజులుండి అక్కడ నుండి మాస్కోకు తిరిగి రావాలని బయల్దేరినప్పుడనుకున్నాడు. కానీ శాంతి సంఘ కార్యాలయంలోకి అడుగు పెట్టగానే మద్రాసు నుండి సినిమా ప్రొడ్యూసర్లు ఫోన్ చేస్తారు. వెంటనే రావాలని శ్రీశ్రీ లేకపోతే అన్ని పనులూ ఆగి పోతాయని చెబుతారు. స్టాక్‌హోం వెళ్ళింది మొదలు తిరుగు ప్రయాణానికి సన్నాహాలు చేసుకోవడంలోనే అతని కాలం గడిచిపోయిందని చెప్పవచ్చు. ఆ రోజుల్లో శ్రీశ్రీ కూడా ఒక డబ్బింగ్ సినిమా చేస్తున్నాడు. అయితే పాటలు, మాటలు రాయడం కరకే అతని వంతు , పూర్తి బాధ్యతంతా రెండవ భార్య సరోజ చూసుకునేది. ఆ సినిమాలో నష్టం రావడం వల్ల శ్రీశ్రీ ఆర్థికంగా బల హీనుడైనాడని చెప్పవచ్చు. మార్వాడీ దగ్గర తాకట్టుపెట్టిన కారును కూడా తిరిగి పొందలేకపోయాడు.

1966 సంవత్సరంలో సోవియట్ లాండ్ బహుమతి నిమిత్తం శుద్ధానంద భారతి అనే స్వామీజీ తమిళంలో "సోవియట్ గీతాంజలి" అనే కావ్యాన్ని రాత్రికి రాత్రి పూర్తి చేసి, తన సొంత ప్రెస్సులో అచ్చువేయించి అవార్డు కమిటీకి పంపించాడు. హిందిలో కిషన్ చందర్‌కూ తమిళంలో 'భారతి'కి బహుమతునివ్వాలన్న నిర్ణయం నిమిషాలమీద జరిగిపోయింది. శ్రీశ్రీ "ఖడ్గసృష్టి" పరిశీలనకు వచ్చినప్పుడు ఒకే సంవత్సరం రెండు దక్షిణాది భాషలకు బహుమతి ఇవ్వవలసిందేనా అన్న మీమాంస వచ్చింది. ఇవ్వకూడదనే ఆంక్ష ఏదీ లేక పోయినా తర్జనభర్జనలు మాత్రం ఘాటుగానే సాగిపోయా యని చెప్పవచ్చు. చివరకు ఖడ్గసృష్టి కూడా బహుమతికి ఎంపికవుతుంది.

మూడవ పర్యటన సోవియెట్ లాండ్ బహుమతి నిమిత్తం 1967 మే 10 వ తేదిన ఢిల్లీ పాలం విమానా శ్రయం నుంచి సోవియట్ టర్బోజెట్‌లో మాస్కోకు వెలుతాడు. 1954లో చూసిన రష్యాకూ,1967లో చూసినప్పుడు అక్కడ చాలా తేడా కనిపించింది. శ్రీశ్రీ మొదటిసారి పర్యటనలో రష్యన్ ప్రజల ముఖాలమీద ఏదో గంభీరమైన మౌనముద్రను గుర్తించాడు. మరో ప్రంచయుద్ధ ప్రమాదం ఆనాటి అంతర్జాతీయ రాజకీయ పరిస్థితులను నీడలా వెన్నాడుతుండడమే ఇందుకు కారణమంటాడు. 1967లో మాత్రం అలాకాదు. ప్రమాదం తొలగిపోయిందనడానికి వీల్లేదుకాని, నిశ్చయంగా దూరమైపోయింది. ఈసారి ప్రజల ముఖాలన్నీ కలకల లాడుతున్నాయి. సొంతమోటారు కారులున్న కుటుంబాల సంఖ్య పెరిగింది. పనిగంటలు తగ్గి తీరుబాటు పెరిగిం దని చెప్పవచ్చు. ప్రజల జీవితాలలో భౌతికసుఖాలు పెద్దమార్పు తీసుకొచ్చాయని భావించవచ్చు. అందుకే శ్రీశ్రీ రష్యన్లది కడుపునిండిన బేరం, చైనీయులది కడుపు మండిన బేరమని చెప్తాడు. 1967లో ప్రపంచపు అగ్ర రాజ్యాలలో ఒకటిగా రష్యాస్థానం స్థిరపడిందని చెప్పవచ్చు.

ఇప్పుడు కూడా శ్రీశ్రీ కి కెమెరా బహూకరించడం జరిగింది. ఆ కెమెరాను శ్రీశ్రీ భార్య సరోజ ఎవరికో దానం చేసేసింది. ఎప్పుడడిగినా బాడుగకు ఇచ్చానంటుంది. మొదటి కెమెరా దుండగులు పాడుచేసినందుకు చాలా విచారించాడు. కాని రెండో కెమెరా ఎప్పుడూ ఏదో ఇబ్బంది పెడుతూండటంవల్ల పోతేపోయిందిలే అను కుంటాడు. కాని సరోజ మాత్రం తెచ్చేతీరుతానని చెబుతుంది. తెచ్చినా ఏం ప్రయోజనం? అది పాడయి పోయింది. దాన్ని బాగు చేయించాలంటే మనదేశంలో పరికరాలు పనికిరావు.

సోవియెట్ పర్యటన పూర్తికావచ్చింది. మాస్కో నుంచి తాష్కెంట్ వెళ్ళారు. శ్రీశ్రీ బృందంలో గాడ్గిల్ అని ఒకాయన ఉన్నాడు. అతనికి ఏ పద్దుకింద సోవియెట్ లాండ్ బహుమతివచ్చిందో తెలియదుగాని గాంధేయ ఆర్థిక శాస్త్రవేత్త అని తెలుసు. ఆ రోజుల్లో అమెరికన్ టైమ్ పత్రిక సోవియెట్ ఆర్థిక వ్యవస్థలో పగుళ్ళు పొడ చూపుతున్నాయని ఒక పెద్దవ్యాసం రాసింది. దాన్ని ఆధారం చేసుకుని గాడ్గిల్ చాలాసార్లు రష్యన్ వ్యవస్థను విమర్శించాడు. రష్యన్ మిత్రుల పక్కన కిషన్ చందర్, శ్రీశ్రీ రష్యన్ విధానాన్ని సమర్థించేవాళ్ళు. పెట్టుబడిదారీ దేశాల పత్రికల రాతలమీద మన ఆలోచనలు ఆధార పడకూడదనే వారి వాదం. చైనాలో సాంస్కృతిక విప్లవం విఫలమయిపోయిందని ఇప్పటికీ ఆ పత్రికలు రాస్తూనే ఉన్నాయి. యాభై సంవత్సరాల వ్యవధిలో సోవియెట్ యూనియన్ ప్రపంచంలోని అగ్రరాజ్యాలలో ఒకటి కావడానికి అక్కడి పంచవర్ష ప్రణాళికలు సఫలమై నాయనడానికి గొప్ప నిదర్శనం అని చెప్పవచ్చు.

చివరిరోజున మాస్కోలో నోవోస్తి అనే వార్తా సంస్థ శ్రీశ్రీ బృందానికి విందును ఏర్పాటు చేసింది. ఆ కార్య క్రమంలో ఎవరో ఒక వ్యక్తి శ్రీశ్రీ ని చక్కని మాటలతో పొగడతాడు. ఆ మాటలు శ్రీశ్రీ కి సోవియెట్ యూని యన్‌లో గెలిచిన బహుమతులన్నిటి కన్నా ఎక్కువ ఆనందాన్ని ఇచ్చిందని తెలిపాడు. మూడవ యాత్రకు

ఇండియా గవర్నమెంట్ 75 రూపాయలను మాత్రమే తీసుకెళ్ళాలని నిబంధనను పెట్టింది. అందువల్ల శ్రీశ్రీ ఖర్చులను చూసుకుని వాడుకునేవాడని తెలుసుకోవచ్చు. ఎందుకంటే ఒక సారి విస్కీ కొనడానికి దగ్గర 20 రూపాయలు డబ్బులు లేక గాడ్గిల్ ను అడుగుతాడు. అతడు మద్యం తప్ప మరేది కొనడానికైనా నువ్వడిగిన 20 ఇస్తానంటాడు. దాన్ని తిరిగివ్వవలసిన అవసరం లేదని చెబుతాడు. శ్రీశ్రీ ఆ డబ్బు వద్దనుకుంటాడు. చివరకు 1967 మే 25 వ తేదీన పాలం విమానాశ్రయంలో దిగడంతో విదేశీపర్యటన ముగుస్తుందని చెప్పవచ్చు.

❖❖❖